శత్రువ్యూహాన్నుంచి ఆ జంట తమ ప్రాణాలను ఎలా దక్కించుకున్నారు?

# లక్క ఇల్లు

చేపూరి శ్రీరాం కథ

రంగడు ఏడుస్తున్నాడు.

ఔను నిజ్జంగా, రంగడు నిజంగానే ఏడుస్తున్నాడు. దేవునిమీద ఒట్టు. రంగని కళ్లు కుండపోతగా కన్నీటిని ప్రవిస్తూనే వున్నాయ్ .

ఐతే! రంగడు ఏడవడం అదేదో ప్రపంచ వింత ఐనట్లు అంత ప్రత్యేకంగా చెప్పడం దేనికి?

ప్రతీ మనిషికి ఏడ్చే సన్నివేశాలు జీవితంలో ఖచ్చితంగా ఎదురవుతాయికదా! కనీసం రెండుసార్లయినా ప్రతీమనిషి ఏడ్వాలిగా...

మొదటిసారి తను జన్మించినప్పుడు...
రెండవసారి తనవాళ్లు మరణించినప్పుడు...

ఐతే!

రంగని ఏడుపు ఆ రెండు సన్నివేశాలకు సంబంధించినది కాదు. పోతే , రంగని ఏడుపు నిజంగా ఆలోచించాల్సిన విషయం.

ఎందుకంటే...

అక్కడి భూస్వామి ధర్మారావు, రంగడు ప్రత్యక్షంగా చూస్తున్నప్పుడే వాని తల్లిని మానభంగం చేసినప్పుడు, ఆ తల్లి "ఒరే నీచుడా! నా పిల్లల ఉసురు తగిలి చస్తావ్. నన్ను ఒదిలిపెట్టరా" అని కంటికి మింటికి ఏకధారలా ఆక్రోశించినప్పుడు... రంగని కంట కన్నీరు రాలేదు.

ఈ విషయం తెలుసుకున్న రంగని తండ్రి ధర్మారావుపై చేతిలోని కొడవలినెత్తగా అతని మనుషులు రంగని ప్రత్యక్షసాక్షిగాచేసి ఆ శరీరాన్ని ఫుట్‌బాల్ ఆడుకున్నప్పుడూ...

రంగని కంట కన్నీరు రాలేదు.

అదే భూస్వామి ఆగ్రహానికి గురై తన ఇల్లు ఓ అర్ధరాత్రి నిశ్శబ్దంగా ప్రపంచంలో



అన్ని పాపాలకు సాక్షిగా రోదిస్తూ మంటల తల్లి ఆ ఇంటిని కబళించి... రంగని చెల్లెల్ని సజీవ దహనం చేసినప్పుడూ...

అప్పుడుకూడా రంగని కంట కన్నీరు రాలేదు.

ఔను రాదుకూడా!

కళ్లముందు జరిగే దుర్ఘటనలన్నీ వేదనలా పేరుకుని కళ్లల్లో నిర్లిప్తత, నిస్సహాయత

కళ్లనీళ్లకు అడ్డుగా గోడకట్టుకున్నాయ్ కాబట్టే వాని కళ్లు నీటిని రానీయవ్.

వాని పెదవులు నవ్వును చూపించవ్.

ఆ ఊర్లోని కొండలు, గుట్టలు వాటిలో రంగడు ఒకడు అంటే...

అతనూ! ఓ బండ!!

అలాంటి రంగడు

ఇప్పుడు ఏడుస్తున్నాడు...

ఇన్ని రోజుల తన వేదనవంతా ఇప్పుడే బయటకు కక్కేస్తున్నట్టు ఎవరూ ఆపలేనంతగా ఏడుస్తున్నాడు.

బడబాగ్నినుండి బయటకు వచ్చిన తుఫాన్‌లా...

ఐతే! ఇంతకీ వాని ఏడుపుకు కారణం...

ధర్మారావు అరాచకాలైతే కాదు.... ఎందుకంటే విధిలేక అతని దగ్గరే పనిచేస్తున్న రంగనికి అవన్నీ కొట్టినపిండి.

ఐతే! వాని ఏడుపు మరింకే కారణమైనా వుందా?

లేకేం! బ్రహ్మాండంగా వుంది.

అది.

ఎంకి!

ఔను, అది నండూరి ఎంకిలాంటిదే.

కిన్నెరసాని పాటలాంటిదే.

వసంతకాలంలో కొత్త చిగురు తొడుక్కున్న కొమ్మమీద కూర్చుని కొత్తరాగాలు పాడాలనుకున్న కోయిల లాంటిది.

పదహారణాల పల్లెపడుచు.

బాపు కుంచెను వెక్కిరించే నేర్పుగల జాణ. అన్ని శృతులనూ పలికించగల వీణ.

మొండి రంగని గుండెనిండా మానవత్వపు సన్నాయిలను పలికించి వాణ్ణో మనిషిగా మార్చిన స్త్రీరత్నం...

అలాంటి ఎంకిఅంటే రంగనికి ప్రాణం...

ఎలాంటి రంగడైనా ఎంకికి ప్రాణమే...

"ప్రేమ" అనే కమ్మని భావనను వాని హృదయంలో, వాని నరనరంలో ప్రతీ చోటా నింపి...

తద్వారా వానినో మనిషిగా... ఆ తరువాత వానినో ప్రేమికునిగా మార్చిన ఓ గొప్ప వ్యక్తి.

ఆ పల్లెలో ప్రతీ వ్యక్తి తల్లోనూ నాలికలా మారిన పడుచు. అన్నింట్లో అన్ని విషయాల్లో అందరికీ సహాయపడే వనిత.

చక్కనైనదేకాదు, చదువుకున్నది, తెలివైనది...

ఆ పల్లె యువకుల కలల్లో సర్వస్వమైపోయినదీ ఎంకి...

అలాంటి ఎంకి...

రేపో ఎల్లుండో రంగని భార్యస్థానంలో నిల్చుండబోయే ఎంకి...

నేడు,

ధర్మారావు మేనల్లుడు శంకరం ఆకలి కోరల్లో చిక్కుకుని, అమానుషమైన సంఘటన జరగబోయే నిమిషంలో—

తన తెలివితో, అతనికి మాయమాటలు చెప్పి తప్పించుకుని వచ్చింది.

అదే!

ఇప్పుడు రంగని ఆవేశానికి కారణం...

ఎందుకంటే ఇప్పుడు వాడు మనిషి... ఆ ఆవేదనే, ఆ ఆక్రోశమే, ఆ నిస్సహాయతే కన్నీళ్లరూపంలో బయటకువెళ్లగక్కబడింది.

ప్రస్తుతం:

గండ్రగొడ్డలి చేతపట్టుకున్న రంగడు మున్ముూర్తులా పరశురామునిలా ఊగిపోతు

న్నాడు.

"నాయాళ్ళి! ఈ ఒకే ఒక వేటుతో వాని తల నేలమీద ఎగిరి కిందపడాల! ఛూ! నీతీ న్యాయం లేని మదుసులు. ఒక తల్లికీ తండ్రికీ పుట్టని దొంగ ముం...."

ఎంకి బలవంతంగా, అతి కష్టంగా ఆపుతోంది వాణ్ణి....

"వద్దు! మావా తొందరపడకు. వాణ్ణి చంపడం నీకు కష్టమైన విషయమేమీ కాదు! కానీ ఆ తరువాత జరుగబోయే విషయాల గురించి ఆలోచించు. నీకేదైనా జరిగితే నేను బతకగలనా?"

"అంటే! వాణ్ణి అలాగే వొదిలెయ్యమంటావా?"

"ఛీ! ఆ నీచుణ్ణి అలాగే వదిలేయనిస్తానా, అదనుచూసి పదునుచూసి దెబ్బతీయాలి మావా" అని లక్ష రకాలుగా చెప్పి వాని ఆవేశాన్ని కొంతవరకుతగ్గించగలిగింది ఎంకి.

○ ● ○

"షాదీకే బాద్ క్యా క్యాహువా" అన్న రోజా పాటకు హమ్ చేస్తూ స్నానం చేస్తోంది ధర్మారావుకూతురు 30సంవత్సరాల నీరజ.

ఆస్తికోసం భర్తను బెడ్‌రూమ్‌లోనే చంపించిన దొడ్డ ఇల్లాలు. ఆ ఆస్తిని తండ్రి ఆస్తిలో కలిపి తండ్రితోనే వుంటున్న అందగత్తె.

అలాంటి నీరజ ఇప్పుడు మగవాడి అవసరంలో వుంది. ఆ కళ్లలో ఆకలి గడ్డకట్టుకుపోయి గుట్టలా మారింది. అలాంటి నీరజ మనస్సులో ఇప్పుడు కదుల్తున్న ఒకే ఒక వ్యక్తి రంగడు.

మోటువాడైనా, మొండివాడైనా, కండ లుతిరిగిన మనిషి, విశాలమైన గుండెలుకల మిస్టర్ ఇండియాలాంటి పర్సనాలిటీ.

పనివాడైనా, పరువాలు విహారం చేస్తున్నవాడు.

వెంటనే అతన్ని పిలిచింది.

"రంగా... రంగా"

"ఆ వస్తున్నానమ్మగోరూ" అంటూ పరుగున వచ్చాడు రంగడు.

## నేరం

జైల్లో ఖైదీల భోజనాల వేళ.

"ఛ... ఛ... ఇది అన్నమా పాడా... అన్నంలో ఇంత అన్యాయంగా రాళ్లు కలిశాయేమిటి"

"అది సరే... ఇంతకూ నువ్వేం నేరంమీద జైలుకొచ్చావు"

"బియ్యంలో రాళ్లు కలిపినందుకు"

— కె.వి.మధుసూదనరావు (కాకినాడ)



"ఒరేయ్. అక్కడ టవల్ మర్చిపోయా ను కాస్త ఇలా తెచ్చివ్వరా" గోముగా అడిగింది.

టవల్ తెచ్చిన రంగణ్ని తెలివిగా లోపలికి లాగింది నీరజ.

"ఇదేంటండమ్మగోరో! అయ్ గారు సూ త్తే నన్ను సంపేత్తారు" వణికిపోతూనే అన్నాడు రంగడు.

"అంటే అయ్ గారు చూడకుంటే పర్లే దనేగా!" తన జోకుకు తనే నవ్వుతూ అంది నీరజ.

అప్పుడు ఎంకి మాటలు ఠక్కున గుర్తుకు వచ్చాయ్ రంగనికి.

"మావా! దాని కళ్లల్లో నీ పట్ల కోరిక కొట్టొచ్చినట్టు కనపడింది నాకు. ఎప్పుడో నీ ముందు తను బయపడకపోదు. అప్పుడు దాన్ని ఆ రాత్రి మామిడితోటలోని గెస్ట్‌హౌస్ కు రమ్మని సెప్పు"

వెంటనే ఠక్కున అన్నాడు రంగడు.

"ఒద్దమ్మగోరో! ఇక్క ఇలా బాగుండదు గానీ తమరు కొంచెం చీకటిపడ్డాక అలా మన తోటవైపుకు రండి. అక్కడే వుంటాను నేను." భయపడుతున్నట్లు నటిస్తూనే అన్నాడు రంగడు.

"అచ్చా! ఇంత ఆలోచన వుందిరా నీ బుర్రలో. సరే రెడీగా వుండు మరి" కన్ను గీటుతూ అంది నీరజ.

○ ● ○

ఆ విషయం తెలుసుకున్న ఎంకి వెంటనే తన పథకం ఆచరణలో పెట్టింది.

శంకరానికి, నీరజకు అక్రమ సంబంధం వుందని తెల్లారితే వాళ్ల పెళ్లి అని ప్రచారం చేయించింది.

ఎంకిని అవమానించినందుకు రంగడు శంకరాన్ని కొట్టబోగా శంకరం రంగని అంతు చూస్తానని బెదిరించినట్లుకూడా ప్రచారం చేయించింది.

"మావా! ఇక చూసుకో, ఆ రోజు లక్క ఇంటిలో ప్రమాదాన్ని ఎదుర్కొన్న పాండవులు తమ ప్రాణాలు దక్కించుకోవ డానికి మాత్రమే ప్రయత్నించారు. కానీ మనం అదే లక్క ఇంటిలో మన మానప్రా ణాలు దక్కించుకోవడమేకాదు. మన శత్రు వుల ప్రాణాలుకూడా తీస్తాం" అంటూ తన ప్లాన్ వానికి వివరించింది.

వెంటనే శంకరానికి చెప్పింది — ఆ సాయంకాలం గెస్ట్‌హౌస్‌లో అతనికోసం రెడీ గా వుంటానని.

ఆ సాయంకాలం...

చీకట్లు అప్పుడప్పుడే ముసురుకుంటు న్నాయ్ .

ఆ ప్రక్క మామిడితోటలో చీకటి దట్టం కాగానే... జరుగబోయే ప్రళయాన్ని సూచి ంచేలా ఉత్తరాన ఒక మెరుపు మెరిసింది.

ఒకవైపునుండి శంకరాన్ని తీసుకువచ్చిం ది ఎంకి.

మరోవైపు రంగనికోసం వచ్చింది నీరజ.

నీరజను గదిలో గట్టిగా కట్టి ఎంకి వెంట వున్న శంకరాన్ని గట్టిగా కట్టెతో కొట్టి స్పృహతప్పించాడు రంగడు.

ఆ ఇద్దర్నీ ఒకే గదిలో వేసి...

ఇంటిని అంటించింది ఎంకి...

అన్యాయాల్నీ, న్యాయాల్నీ, మంచినీ, చెడునూ అన్ని విషయాల్లో ఒకేలా ప్రవర్తిం చే జ్వాలలు భగ్గున మండి ఆ గదిని ఆకలిగా

కబళించసాగాయ్. నీరజ అరుపులూ, కేకలు వారినేమాత్రం బాధించలేదు.

ఇల్లు కాలుతోంది...

రంగడు, ఎంకి ఇప్పుడు ప్రళయనృత్యాన్ని సాగించిన శివపార్వతుల్లా వున్నారు.

వెంటనే ఎంకి, రంగడు తమకు అవసరమైన వస్తువులతో సహా వేరే గ్రామానికి తరలిపోయారు.

ఆ తెల్లారి —

గెస్ట్ హౌస్‌లో శవాలు ఎంకి, రంగనివని ప్రజలు నిర్ణయించారు.

నీరజ, శంకరం కల్సి పారిపోతుండగా తాము చూశామని కొందరు చెప్పారు.

ఇదంతా ఎంకి ప్లాన్‌లో భాగమే.

ధర్మారావుపై కోపంతో ఉన్న ప్రజలు, ఎంకికి ఎంతో సహాయపడ్డారు ఈ విషయంలో —

ఇప్పుడు ధర్మారావు తేలుకుట్టిన దొంగ. అతను ఇప్పుడు ఎవర్నీ, ఏమీ చేయలేడు. ఎందుకంటే ఆ పల్లెప్రజల దృష్టిలో —

ఎంకి, రంగడు శవాలైపోయారు.

శంకరం, నీరజ లేచిపోయారు.

★

